సాక్షి
రంగారెడ్డి

గురువారం । 26 । జనవరి । 2023



మరణాల రేటు తగ్గించాలి

ప్రతీ పీహెచ్‌సీ పరిధిలో మాతాశిశు మరణాల రేటు తగ్గించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి స్వర్ణకుమారి సూచించారు. 8లో▸

27న 'రాగా రాసా ఔర్ పుర్సత్'

సాక్షి, సిటీబ్యూరో: 'రాగా రాసా ఔర్ పుర్సత్' పేరుతో దేశంలోని విభిన్న నగరాల్లో నిర్వహించనున్న హిందుస్థానీ క్లాసికల్ కన్సర్ట్ టూర్‌కు నగరం ప్రారంభ వేదిక కానుంది. ముంబైకి చెందిన ప్రఖ్యాత శాస్త్రీయ గాయకులు నిరాలీ కార్తీక్, ఢిల్లీకి చెందిన సితార్ స్టార్ మెహతాబ్ అలీ నియాజీ సంగీత ప్రదర్శనతో శుక్రవారం సాయంత్రం బంజారాహిల్స్‌లో 'రాగా రాసా ఔర్ పుర్సత్' కచేరీ నిర్వహించనున్నారు.

నో ఎంట్రీ..

సాక్షి, సిటీబ్యూరో: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో జరగనున్న కార్యక్రమాల దృష్ట్యా గురువారం మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ మార్గంలోకి సాధారణ వాహనాలు అనుమతించబోమని బుధవారం ట్రాఫిక్ చీఫ్ జి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మూసివేత కారణంగా సోమాజిగూడ, మోనప్ప ఐలాండ్, వీవీ స్టాచ్యూ ప్రాంతాల కేంద్రంగా ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని స్పష్టం చేశారు.

న్యూస్‌రీల్

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

మొయినాబాద్: జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోర్సులో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టీఎస్‌డబ్ల్యూసీడీసీ చైర్‌పర్సన్ ఆకుల లలిత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిలుకూరులోని దుర్గాబాయి మహిళ, శిశు వికాసకేంద్రంలో.. బీపీఎం పరిశ్రమ, పరిచయం, సైబర్ సెక్యూరిటీ, ప్రాథమిక రూల్స్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ట్రెనింగ్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామని, 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉండి, ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన మహిళలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, తెల్లరేషన్, ఆధార్ కార్డు, కుల, ఆదాయ, స్థానిక ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు, ఆరు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను దరఖాస్తుకు జతచేయాలని తెలిపారు. వివరాలకు 7660022524, 8074735661 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

రేపు ఇంటర్వ్యూలు

కొందుర్గు: మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకర్ల సమక్షంలో సర్టిఫికెట్లు పరిశీలించి, అర్హులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కులం, ఆదాయం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో పాటు ఆయా రంగాల్లో అనుభవ ధ్రువీకరణ పత్రాలను తీసుకుని హాజరు కావాలని అభ్యర్థులకు సూచించారు.

'కంటి వెలుగు'తో పేదలకు మేలు

హోంమంత్రి మహమూద్ అలీ

బంజారాహిల్స్: రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 43 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంతో రెండో విడత కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేశామని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. బుధవారం సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎంఎస్ మక్తాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగుతో పేదలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఈ పథకానికి గిన్నిస్ బుక్‌లో చోటుదక్కే అర్హత ఉందన్నారు.

డ్రగ్ సప్లయర్ ఇమ్మానుయేల్ అరెస్టు

కొకైన్ స్వాధీనం చేసుకున్న హెచ్–న్యూ

సాక్షి, సిటీబ్యూరో: ఉత్తరాది నుంచి సిటీకి డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్‌ను హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్–న్యూ) అధికారులు అరెస్టు చేశారు. ఇతడి నుంచి కొకై న్, నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ చక్రవర్తి గుమ్మి వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఇమ్మానుయేల్ ఒసాండు 2016లో స్టూడెంట్ వీసాపై భారత్‌కు వచ్చాడు. ముంబైలో స్థిరపడిన ఇతగాడు తేలిగ్గా డబ్బు సంపాదించడం కోసం డ్రగ్స్ దందా మొదలెట్టాడు. 2020 డిసెంబర్‌లో అక్కడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాడు. బయటకు వచ్చిన తర్వాత డ్రగ్స్ పెడ్లర్ నుంచి సప్లయర్‌గా మారాడు. ముంబైకే చెందిన డ్రగ్ డీలర్ లెవల్ అరుమ్ నుంచి కొకైన్ ఖరీదు చేసి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పెడ్లర్స్‌కు సరఫరా చేస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ పెడ్లర్ కోరడంతో 5 గ్రాముల కొకై న్‌తో నగరానికి వచ్చాడు. దీనిపై సమాచారం అందుకున్న హెచ్–న్యూ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్ నేతృత్వంలో ఎస్సై జీఎస్ డానియల్‌తో కూడిన బృందం వలపన్ని బహదూర్‌పుర ప్రాంతంలో పట్టుకుంది. ఇతడి నుంచి కొకైన్‌తో పాటు రూ.60 వేల నగదు స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం బహదూర్‌పుర పోలీసులకు అప్పగించింది.


28న నీటి సరఫరాకు అంతరాయం

సాక్షి, సిటీబ్యూరో: ఈ నెల 28న నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుందని బుధవారం జలమండలి ప్రకటించింది. మైలార్‌దేవ్‌పల్లి ఫేజ్–2లోని 5 ఎంఎల్ రిజర్వాయర్ 1200 ఎంఎం డయా స్లూయిజ్ మరమ్మతు పనులను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు చేపడుతున్నట్లు తెలిపింది. నీటి సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాలివే: డివిజన్ –1: శాస్త్రిపురం, డివిజన్–2 : బండ్లగూడ, డివిజన్ –3: భోజగుట్ట, డివిజన్–4 : ఆళ్లబండ, డివిజన్–16: మధుబన్, దుర్గా నగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నంబర్, డివిజన్ –18: కిస్మత్‌పూర్, గంధం గూడ, డివిజన్ –20: ధర్మసాయిలో అంతరాయం ఉంటుంది.

పద్మభూషణులు



త్రిదండి చిన జీయర్‌స్వామి



కమలేష్ డి.పటేల్

చినజీయర్‌స్వామి, కమలేష్ డి.పటేల్‌కు అరుదైన గౌరవం

- ప్రతిష్టాత్మక అవార్డులు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- హర్షం వ్యక్తంచేస్తున్న భక్తులు, అభిమానులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా/ నందిగామ: జిల్లా సిగలో పద్మాలు వికసించాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు ప్రకటించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది మందికి పద్మభూషణ్ అవార్డులు ప్రకటించగా.. వీరిలో ఇద్దరు ప్రముఖులు జిల్లాకు చెందిన వారే ఉండటం విశేషం. వీరిలో ఒకరు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చినజీయర్‌స్వామి కాగా.. మరొకరు ధ్యాన గురువు కమలేష్ డిపటేల్(దాజీ).

ఆధ్యాత్మిక, సేవాతత్పరుడు

ఆధ్యాత్మిక రంగంతో పాటు విద్య, వైద్య, సామాజిక రంగాల్లోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చినజీయర్‌స్వామిని పద్మభూషణ్ వరించింది. ఏపీకి చెందిన ఆయన ఇరవై ఏళ్ల క్రితం శంషాబాద్ సమీపంలో శ్రీరామనగరం పేరుతో ఆశ్రమం ఏర్పాటు చేశారు. జీవా గురుకులం, నేత్ర విద్యాలయం, దివ్యసాకేతం వంటి సంస్థలను నెలకొల్పి ఆయా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. సమతా స్ఫూర్తి కేంద్రంలో 216 అడుగుల ఎత్తైన భారీ సమతా మూర్తి విగ్రహాన్ని నెలకొల్పారు. ఇందులో 108 దివ్య క్షేత్రాలను ఏర్పాటుచేశారు. వికాస తరంగిణి పేరుతో విపత్తుల సమయంలో బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. నేత్ర విద్యాలయంలో అంధ విద్యార్థులకు వసతి, చదువు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆయనకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ లక్షలాది మంది భక్తులు, అభిమానులు ఉన్నారు. చినజీయర్‌కు అవార్డు రావడంపై ఆయన శిష్యులు హర్షం వ్యక్తంచేశారు.

ధ్యానగురువు.. ప్రకృతి ప్రేమికుడు

గుజరాత్‌కు చెందిన ప్రముఖ ధ్యాన గురువు కమలేశ్ డిపటేల్‌ను పద్మభూషణ్ అవార్డు వరించింది. ధ్యానం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రతను సాధించాలనే సంకల్పంతో పదేళ్ల క్రితం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలానికి చేరుకున్నారు. సుమారు 1,400 ఎకరాల్లో కన్హాశాంతి వనం పేరుతో ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌ను నెలకొల్పారు. ఒకేసారి లక్ష మంది కూర్చుని ఏకాంతంగా ధ్యానం చేసే అవకాశం కల్పించారు. ఇక్కడ 160 దేశాలకు చెందిన సుమారు ఐదువేల మంది అభ్యాసికులు ఉన్నారు. ఒకప్పుడు ఎడారిలా ఉన్న ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి.. పచ్చదనం పరిఢవిల్లేలా చేశారు. మానసిక రుగ్మతలతో బాధపడుతున్న అనేక మందికి ధ్యానంతో నయం చేస్తున్నారు. 2025 నాటికి ఇక్కడ 30 బిలియన్ల మొక్కల నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశగా ఇక్కడ ఏటా వేలాది మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాపాడుతున్నారు. ధ్యాన గురువుగా ఆయన చేస్తున్న సేవలకు ఇప్పటికే అనేక అవార్డులు అందుకున్నారు. ఈ క్రమంలో పద్మ భూషణ్ రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. 1978 గుజరాత్ వర్సిటీలో ఫార్మసీ కోర్సులో డిగ్రీ పూర్తి చేశారు. 1980లో అమెరికాలోని న్యూయార్క్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. కమలేష్ పటేల్‌కు ఇద్దరు కుమారులు, ముగ్గురు మనవలు ఉన్నారు.



కేసీ తండాలోని కొత్వాల్ చెరువు కట్టపై నిర్మిస్తున్న శివుడి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి, బీఆర్‌ఎస్ స్థానిక నాయకులు

అబద్ధాలతో గద్దెనెక్కిన బీజేపీ

- హామీల అమలులో కేంద్రం విఫలం
- గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పాపం మోదీదే
- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- తుమ్మలూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం

మహేశ్వరం: తాము అధికారంలోకి వస్తే ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షల చొప్పున జమ చేస్తామని చెప్పిన బీజేపీ నేతలు తొమ్మిదేళ్లు గడుస్తున్నా హామీని అమలు చేయడం లేదని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఎద్దేవా చేశారు. అబద్ధాలతో గద్దెనెక్కిన ఆ పార్టీకి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆమె ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. తుమ్మలూరు గేటు (శ్రీశైలం జాతీయ రహదారి) నుంచి మహేశ్వరం వరకు రూ.14.20 కోట్లతో చేపట్టిన డబుల్ రోడ్డు పనులను ప్రారంభించారు. రూ.2 కోట్లతో తుమ్మలూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మోదీ సర్కార్ దారుణంగా విఫలమైందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఏటా రెండు కోట్ల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులను ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను.. రూ.1,200 పెంచిన ఘనత బీజేపీ పాలకులదేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంలో వీరికి సాటి ఎవరూ లేరన్నారు. ప్రతీ గ్రామానికి రోడ్డు వేయించి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూస్తామని హామీ ఇచ్చారు. శ్రీశైలం– బెంగళూరు హైవేలను కలిపేందుకు తుమ్మలూరు, మహేశ్వరం మీదుగా మన్సాన్‌పల్లి,అమీర్‌పేట్, స్టేషన్ తిమ్మాపూర్ వరకు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు.మహేశ్వరం ఎలక్ట్రానిక్ పార్కులో విప్రో, మలబార్‌తో పాటు రావిర్యాల,తుక్కుగూడలో అమెజాన్, రేడియంట్ తదితర కంపెనీల ద్వారా స్థానిక యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని స్పష్టంచేశారు. త్వరలోనే ఇక్కడికి మరిన్ని పెద్ద కంపెనీలు రానున్నాయని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేవలం రూ.600 పెన్షన్ ఇస్తుండగా తెలంగాణలో మాత్రం రూ.2 వేలు ఇస్తున్నామన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలు చేపడతామని స్పష్టంచేశారు.

తుమ్మలూరులో భారీ ర్యాలీ

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా ఇళ్ల పైనుంచి పూల వర్షం కురిపించారు. డప్పు చప్పుళ్లు, బాణసంచాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సీహెచ్. శ్రీనివాసరావు, ఈఈ శ్రావణ్ ప్రకాశ్, ఎంపీపీ కె.రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునీత, తుమ్మలూరు సర్పంచ్ మద్ది సురేఖరెడ్డి, ఉప సర్పంచ్ కె.శ్రీహరిముదిరాజ్, ఎంపీటీసీ మద్ది రామిరెడ్డి, జిల్లా రైతు కమిటీ సభ్యురాలు గంట అర్పిత, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు సురేందర్‌రెడ్డి, ఆనందం, మాజీ సర్పంచ్‌లు గంట నర్సిరెడ్డి, గట్టగళ్ల శాంతమ్మ, మద్ది కరుణాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, రాజు, జంగయ్య, తులసిరెడ్డి, డీఈలు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీడీఓ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా కేసీతండా

కేసీతండా చెరువు కట్ట పర్యాటక ప్రాంతంగా మారుతుందని మంత్రి సబితారెడ్డి అన్నారు. ఇక్కడ నిర్మిస్తున్న భారీ శివుడి విగ్రహ నిర్మాణ పనులను పలువురు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఉప్పుగడ్డ తండా సమీపంలో సంత్ సేవాలాల్ ఆలయాన్ని నిర్మిస్తామన్నారు.

లాలాజీకి ప్రపంచ స్థాయి గుర్తింపు

- రామచంద్ర మిషన్ గురూజీ కమలేష్ పటేల్
- కన్హా శాంతివనంలో ఇన్నర్ పీస్ మ్యూజియం ప్రారంభం
- పది రోజుల పాటు కొనసాగనున్న సంగీత సంబరాలు



సంగీతం ఆలపిస్తున్న ప్రముఖ సంగీత కళాకారిణి కౌశిక చక్రవర్తి బృందం



కన్హాలో ఇన్నర్ పీస్ మ్యూజియాన్ని ప్రారంభిస్తున్న గురూజీ కమలేష్ పటేల్

నందిగామ: శ్రీరామచంద్ర మిషన్ పూర్వ గురూజీ లాలాజీ మహారాజ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని శ్రీ రామచంద్ర మిషన్ (హార్ట్‌ఫుల్‌నెస్ కేంద్రం) గురూజీ కమలేష్ పటేల్ అన్నారు. కన్హా శాంతివనంలో లాలాజీ జయంతి ఉత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 150 ఏళ్ల క్రితం లాలాజీ రూపంలో ఓ మహోన్నత వ్యక్తి జన్మించారని, అసలైన ఆనందాన్ని మనలోనే కనుగొనే మార్గాన్ని చూపారని, ఆయనే లాలాజీ అని తెలిపారు. సంగీతం దైవత్వానికి చేరువ చేస్తుందని, ఇందులో భాగంగానే దేశంలోని అత్యుత్తమ సంగీత కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశామని స్పష్టంచేశారు. పది రోజుల పాటు ఎనిమిది మంది ప్రముఖ సంగీత కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం లాలాజీ ఇన్నర్ పీస్ మ్యూజియాన్ని ప్రారంభించారు.

ఆకట్టుకున్న సంగీతం..

ప్రముఖ సంగీత కళాకారిణి కౌశిక చక్రవర్తి గాత్రం అందరినీ ఆకట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 160 దేశాలకు చెందిన కళాకారులు, సంగీత ప్రియులు, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో చేగూరు, తిమ్మాపూర్, కన్హా శాంతివనం పరిసరాల్లో ఎక్కడ చూసిన కార్లు, బస్సులు తదితర వాహనాలతో రద్దీ నెలకొంది.

ఆయుష్మాన్ భవ

- ఆరోగ్య శ్రీ తరహాలో కొత్త పథకానికి కేంద్రం శ్రీకారం
- దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం
- రూ.5 లక్షల వరకు ఫ్రీ ట్రీట్‌మెంట్
- జిల్లాలో 9.5 లక్షల మంది అర్హులు
- వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది



షాబాద్‌లో వివరాలు సేకరిస్తున్న సీఎస్‌సీ ఆపరేటర్లు, ఆరోగ్యమిత్రలు

షాబాద్: రాజీవ్ ఆరోగ్యశ్రీ స్థానంలో 'ఆయుష్మాన్ భారత్' పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ దీన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా అర్హులైన నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు ప్రారంభించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తోంది. వీరికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తోంది. జిల్లాలో సుమారు 9.50 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు. ఇప్పటివరకు 25 వేల మంది డిటెయిల్స్‌ను ఆన్‌లైన్ చేశారు.

ఆన్‌లైన్‌లో వివరాల నమోదు

ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశంలో ఎక్కడైనా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చు. ఇందుకోసం లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఈకేవైసీ చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లావ్యాప్తంగా వైట్ రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుల వివరాలను.. ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న సీఎస్‌సీ (కామన్ సర్వీస్ సెంటర్) ఆపరేటర్లు, ఆరోగ్య మిత్రలు పీఎంజేఏవై (ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన) వెబ్‌సైట్‌లో లబ్ధిదారుడి ఆధార్ నంబర్ నమోదు చేయగానే పూర్తి వివరాలు వస్తాయి. అర్హులైన వారి సెల్‌నంబర్, ఫుడ్ సెక్యూరిటీ కార్డు నంబర్, అడ్రస్‌లు నమోదు చేయగానే సెల్‌ఫోన్‌కు ఓటీపీ నంబర్ వస్తుంది. దీని ఆధారంగా వివరాలు ఎంటర్ చేస్తున్నారు. సెల్‌నంబర్ అనుసంధానం లేకపోతే లబ్ధిదారుడి ఫొటో తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 25 వేల మంది వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. గత నెల 23న ఈ కార్యక్రమం మొదలైంది. ఈకేవైసీ చేయడానికి వైద్య సిబ్బంది ముందుకు రావడం లేదు. దీంతో జిల్లాలో వెయ్యి మంది ఆపరేటర్లు, ఆరోగ్య మిత్రలు ఇంటింటికీ తిరిగి ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ అమలుతో ఆరోగ్యశ్రీని పీఎంజేఏవైలో విలీనం చేశారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు వైద్య సేవలందనున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇది వరకు రూ.2 లక్షల వరకు వైద్య ఖర్చులు వెచ్చించే వారు. కానీ ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ ద్వారా కేంద్రం నుంచి రూ.5 లక్షల వరకు పొందవచ్చు.

సంతోషకరం



ఆయుష్మాన్ భారత్ పథకంలో ఈకేవైసీ చేయించుకున్నా. ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య చికిత్సలకు అవకాశం ఉండటం సంతోషకరం. మా ఇంటి వద్దకు వచ్చి ఈకేవైసీ చేశారు.

– పద్మమ్మ, ముద్దెంగూడ

ఇంటింటికీ వెళ్తున్నాం



ఆయుష్మాన్ భారత్ పథకం అమలు కోసం ఇంటింటికీ తిరిగి తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరి ఈకేవైసీ నమోదు చేస్తున్నాం. ఒక్కొక్కరం నిత్యం 50 ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తున్నాం.

– కిరణ్‌కుమార్, సీఎస్‌సీ ఆపరేటర్, షాబాద్

సహకరించాలి



ఆయుష్మాన్ భారత్ పథకం కోసం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరూ సీఎస్‌సీ ఆపరేటర్ల వద్ద ఈకేవైసీ చేయించుకోవాలి. ఆపరేటర్లు రాగానే రేషన్‌కార్డు, సెల్ నంబర్లు ఇచ్చి సహకరించాలి.

– రాజేశ్వర్‌రెడ్డి, సీఎస్‌సీ జిల్లా మేనేజర్



రాజ్‌భవన్ మార్గంలోకి నో ఎంట్రీ

సాక్షి, సిటీబ్యూరో: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో జరగనున్న కార్యక్రమాల దృష్ట్యా గురువారం మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ మార్గంలోకి సాధారణ వాహనాలు అనుమతించబోమని ట్రాఫిక్ చీఫ్ జి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. సోమాజిగూడ, మోనప్ప ఐలాండ్, వీవీ స్టాచ్యూ ప్రాంతాల కేంద్రంగా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని చెప్పారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that my clients, 1). **Sappidi @ Kavali Laxmamma,** W/o. late Ramulu, aged about 78 years, Occ: Nil, R/o. H.No. 4-47, Kongaaavirayala Village, Maheshwaram Mandal, RR District, 2). **B. Jagadamba,** W/o. Chandrtaiah, R/o, H.No. 7-5, Saraswathiguda, Kandukur Mandal, RR District, 3). **T. Ranimma,** W/o. Narisimha, H.No. 1-22, Gudur Village, Kandukur Mandal, RR District, 4). **Katikala Padmamma,** W/o. K. Yadiah, H.No. 1-103, Maheshwaram Village and Mandal, RR District, 5). **Budidha Shamala** W/o. Chenaiah, R/o Plot No. 249, Airport Colony, Shamshabad, RR District 6). **Delli Kistamma,** W/o. Narayana, H.No. 1-22, Annojiguda, Kandukur Mandal, RR District, 7). **J. Padma @ Anitha** W/o. Pandaiah, R/o H No. 1-109, Pulimamidi Village, Kandukur Mandal, RR District, are the Joint owners and possessors of the below Schedule property along with the 1). Sappidi @ Kavali Sudarshan, s/o Late Ramulu and 2). Sappidi @ Kavali Shobha as it is an ancestral property and my clients are share holders of the same. If anybody purchased or entered into any transaction behind the back of my clients, they shall not bound by the same. For more clarifications please contact my address and return the same or else my client will adopt the appropriate proceedings available them as per law.

SCHEDULE OF PROPERTY

All the piece of Agricultural land in Sy No. 293 admeasuring Acre 01-09 Guntas, in Sy No. 294 admeasuring Acre 01-11 Guntas, in Sy No. 312, admeasuring Acre 03-32 Guntas, in Sy No. 313, admeasuring Acre 01-38 Guntas total admeasuring Acre 08-10 Guntas of Kongara Kurd(A) Revenue Village, Maheshwaram Mandal, Ranga Reddy District is bounded by: North: Land of Shankaraiah, South: Forest, East: Land of Bathula Ramesh and, West: Land of Babaiah.

Sd/- M/s. P. ASHOK, B.Sc.MBA.LL.M.
Advocate,
OFFICE: H.No.10-67, Opp: MRO Office, Maheshwaram (V) & (M), Ranga Reddy District, TS. Ph No. 9848721918, 9502771513
Date: 25/01/2023

విద్యుత్ సమస్యను పరిష్కరించండి

టీఎస్ఎస్‌పీడీసీఎల్ చైర్మన్‌కు ఎమ్మెల్యే వినతి



అధికారి రఘుమారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల: నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమారెడ్డిని ఎమ్మెల్యే కాలె యాదయ్య కలిసి విన్నవించారు. బుధవారం నగరంలో ఆయనను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో సాయంత్రం సమయంలో విద్యుత్ అంతరాయం వల్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. సాయంత్రం సమయంలోనే రైతులు కోసిన పంటలను కడిగి ప్యాకింగ్ చేస్తారని అప్పుడు విద్యుత్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్‌లు, లైన్‌ల షిఫ్టింగ్ సమస్యలు, తదితర వాటిపై ఆయనతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై ఆయన సానుకులంగా స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్‌రూరల్: పట్టణ సమీపంలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(నాగర్‌కర్నూల్)లో 2023–24 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం టీజీయూజీ సెట్ అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియెట్ సెకండియర్ విద్యార్థులు ఫిబ్రవరి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్.కామ్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

మాతాశిశు మరణాల రేటు తగ్గించాలి

- టీకాలు సక్రమంగా వేయాలి
- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి స్వర్ణకుమారి
- పీహెచ్‌సీ సబ్‌సెంటర్ తనిఖీ



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి స్వర్ణకుమారి

చేవెళ్ల: ప్రతీ పీహెచ్‌సీ పరిధిలో మాతాశిశు మరణాల రేటు తగ్గించాలని, సక్రమంగా టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి స్వర్ణకుమారి సూచించారు. మండల కేంద్రంలోని సబ్‌సెంటర్‌ను బుధవారం తనిఖీ చేసి, డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ దామోదర్ ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పీహెచ్‌సీల పరిధిలో గర్భిణీల నమోదు సక్రమంగా చేసి వారికి సూచనలు, సలహాలు అందించాలన్నారు. రక్తహీనత దరి చేరకుండా వారికి న్యూట్రిషన్ గురించి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో గర్భిణీల వివరాలు సేకరించి తరచుగా వారి ఆరోగ్య పరిస్థితిని ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పరిశీలిస్తూ వివరాలు తెలుసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్యులు ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సక్రమంగా జరగాలన్నారు. డివిజన్‌లోని వైద్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహిస్తూ డివిజన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో సీహెచ్ఓ గోపాల్‌రెడ్డి, డివిజన్‌లోని అన్ని పీహెచ్‌సీల వైద్యులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ఓటర్లు

- గన్ పవర్ కంటే ఓటు చాలా గొప్పది
- ఆర్‌డీఓ వెంకటాచారి



జాతీయ ఓటరు దినోత్సవంలో పాల్గొన్న ఆర్‌డీఓ, తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్‌డీఓ వెంకటాచారి సూచించారు. బుధవారం తహసీల్దార్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పీ.కృపేష్ , మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతితో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తా నుంచి ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్‌డీఓ మాట్లాడుతూ సామాన్యుడికి ఓటు వజ్రాయుధమని అన్నారు. గన్ పవర్ కంటే ఓటు చాలా గొప్పదన్నారు. దేశ స్థితిగతులను ప్రభావితం చేసే పవర్ ఓటుకు ఉందన్నారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించడం చాలా గర్వకారణమన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాహసోపేతమైన నిర్ణయాలకు ఓటు ఎంతో విలువైందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ఓటర్లు అన్నారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడం, అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యాదగిరి, ఎంపీడీఓ జయరాం విజయ్, ఏఈ ఇంద్రాసేనారెడ్డి, ఎస్ఐ సు రేశ్, ఆర్ఐలు కృష్ణ , పుష్పలత, ఎంపీఓ లక్‌పతి నా యక్‌లతో పాటు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్లకు లైసెన్స్‌లు తప్పనిసరి

జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ అధికారి హరినాథ్



శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

చేవెళ్ల: ఫర్టిలైజర్ డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్‌లు పొంది ఉండాలని, సకాలంలో డీలర్లు లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ కార్యాలయ అధికారి హరినాథ్ తెలిపారు. మండల పరిధిలోని కందవాడ రైతు వేదిక వద్ద బుధవారం చేవెళ్ల డివిజన్ స్థాయిలో ఏడీఏ రమాదేవి ఆధ్వర్యంలో నాలుగు మండలాలకు చెందిన డీలర్లకు ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఓఎల్ఎంఎస్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫర్టిలైజర్ డీలర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చెప్పారు. డీలర్లు తమ దుకాణానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ఇప్పటి నుంచి నిర్దేశించిన గడువులోగా లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకొని రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. నిబంధనలు పాటించని డీలర్లపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ శిక్షణలో చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన ఫర్టిలైజర్స్ డీలర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఓలు తులసీ, వెంకటేశం, సురేశ్ రాగమ్మ, వ్యవసాయ విస్తారణ అధికారులు స్వాతి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు తారుమారు!

- రియల్టర్లతో రెవెన్యూ సిబ్బంది కుమ్మక్కు
- 42 ఎకరాల భూమికి తప్పుడు పత్రాల సృష్టి
- రెండేళ్ల క్రితం షాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు
- ఇద్దరు రిటైర్డ్ వీఆర్‌ఓలకు రిమాండ్



బి.అంజయ్యయాదవ్



నర్సింహులు

షాబాద్: కంచే.. చేను మేసినట్లుగా ప్రభుత్వ, ప్రైవేటు భూములకు భద్రత కల్పించాల్సిన అధికారులే.. రియల్టర్లతో కుమ్మక్కై, వాటిని కాజేసేందుకు యత్నించారు. ఏకంగా రెవెన్యూ రికార్డులు మాయం చేసి, తప్పుడు పత్రాలను సృష్టించి ఆయా భూములను కబ్జాదారులకు కట్టబెట్టేందుకు యత్నించారు. ఈ అంశంపై సదరు బాధితులు రెండేళ్ల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బుధవారం నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం వీరిని జైలుకు తరలించింది. వివరాలు ఇలా ఉన్నాయి.. షాబాద్ మండలం సోలీపేట గ్రామంలో ఎన్ జయలక్ష్మికి 42.22 ఎకరాల పట్టా భూమి ఉంది. టైటిల్ డీడ్ సహా పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయి. ఇదే భూమిపై వాసుదేవ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కన్నుపడింది. ఎలాగైనా ఈ భూములను చేజిక్కించుకోవాలని భావించిన రియల్ ఎస్టేట్ సంస్థ జయలక్ష్మి తండ్రి నుంచి సాదాబైనమా ద్వారా 18 ఏళ్ల క్రితం కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించింది. ఆ తర్వాత ఇదే పత్రాలను ఆధారంగా చూపించి సేల్‌డీడ్ సృష్టించారు. ఇందుకు అప్పటి వీఆర్‌ఓలు బి.అంజయ్య యాదవ్, నీరటి నర్సింహులు సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్జనకు అలవాటుపడిన వీరు రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారు. అంతేకాదు ఈ భూములకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించారు. మూడేళ్ల క్రితం ఈ అంశం బహిర్గతమైంది. తండ్రి నుంచి వారసత్వంగా లభించిన భూమిని ఇతరులు కబ్జా చేసినట్లు గుర్తించిన జయలక్ష్మి నిర్ఘాంతపోయింది. న్యాయం చేయాలని కోరుతూ 2020లో షాబాద్ పోలీసులను ఆశ్రయించింది. నేర పరిశోధనలో భాగంగా ఆర్థిక నేరాల పరిశోధన విభాగం ఈ కేసును దర్యాప్తు చేపట్టింది. సోలీపేట్ వీఆర్వోలుగా పని చేసిన బి.అంజయ్యయాదవ్, నీరటి నర్సింహులు రెవెన్యూ రికార్డులు తారుమారు చేయడంతో పాటు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు గుర్తించారు. మంగళవారం వారిని అరెస్ట్ చేసి చేవెళ్ల కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి వారిని రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం వీఆర్‌ఓలు ఇద్దరూ ఉద్యోగ విరమణ పొందడం గమనార్హం.

ఓటు విలువ తెలుసుకో..



కొందుర్గులో మానవహారం నిర్వహించిన విద్యార్థులు

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్ మండల కేంద్రాల్లో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ తీసి, మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం యువత, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చౌదరిగూడ తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటు హక్కు విలువను తెలుసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేయించుకోవాలని, విధిగా ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కొందుర్గు తహసీల్దార్ రమేశ్‌కుమార్, ఎంపీడీఓలు ఆంజనేయులు, మహేశ్‌బాబు, ఎంపీఓలు లాలయ్య, విజయ్‌కుమార్‌పాల్, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపైనా ఉందని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రలోభాలకు లొంగకుండా, కుల, మత, వర్గ, భాష ప్రభావం లేకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నోడల్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ.. మీ ఓటే మీ స్వరం, మీ భవిష్యత్తుకు నాంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏఓ గీతారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి రామారావు, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ప్రవీణ్‌కుమార్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పి.కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువకుడి అదృశ్యం



మహ్మద్ ఖాజా (ఫైల్)

పహాడీషరీఫ్: మానసిక స్థితి సరిగ్గా లేని ఓ యువకుడు కనిపించకుండా పోయాడు. ఈ సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. వాదే ముస్తఫా బస్తీకి చెందిన మహ్మద్ ఇబ్రహీం కుమారుడు మహ్మద్ ఖాజా(21)కు మానసిక స్థితి సరిగ్గా లేదు. ఈనెల 20వ తేదీన సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లిన మహ్మద్ ఖాజా తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయమై అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆరు నెలల క్రితం కూడా ఇలాగే బయటికి వెళ్లిన అతను 20 రోజుల అనంతరం తిరిగొచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో గానీ, 94906 17241 నంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

తహసీల్దార్ అనితారెడ్డి



గుడిసెలను తొలగిస్తున్న సిబ్బంది

అబ్దుల్లాపూర్‌మెట్: ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అనితారెడ్డి హెచ్చరించారు. అబ్దుల్లాపూర్‌మెట్ సర్వే నంబర్ 283లోని ప్రభుత్వ భూమిలో ఇటీవల స్థానికులు గుడిసెలు వేసిన విషయం తెలిసిందే. బుధవారం తెల్లవారుజామున పోలీసు బలగాలతో వెళ్లిన తహసీల్దార్ జేసీబీలతో ఆయా గుడిసెలను కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇదే సర్వే నంబర్‌లో గతంలో అక్రమంగా గుడిసెలు వేస్తే తొలగించినప్పటికీ మరలా వేశారని అన్నారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

ఆదివాసులపై వైమానిక దాడులు రాజ్యాంగ విరుద్ధం

సుందరయ్యవిజ్ఞాన కేంద్రం: దండకారణ్య ఆదివాసులపై వైమానిక దాడులు రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలపై భారత ప్రభుత్వం చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుద్ధి జీవులు, ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ దక్షిణ బస్తర్‌లోని కిష్టారం–పామేడు ప్రాంతంలో జరిగిన సైనిక దాడి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఎయిర్‌లైన్స్, హెలికాప్టర్లలో కోబ్రా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు వెళ్లి బాంబు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిలో కోటం హంగి అనే ఆదివాసి యువతి మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని జీవించే హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం తానే దేశ ప్రజలపై వైమానిక యుద్ధం చేయడం భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధానికి వ్యతిరేకంగా శాంతిని, మానవ హక్కులను కోరుకుంటున్న తరుణంలో ప్రభుత్వం ఇలా ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించడం ఆందోళన కలిగిస్తుందన్నారు.

కనెక్షన్ కట్ చేస్తే.. కత్తి తీశాడు

రాజేంద్రనగర్: బిల్లు చెల్లించలేదని విద్యుత్ కనెక్షన్ కట్ చేయడంతో ఓ వినియోగదారుడు విద్యుత్ శాఖ కాంట్రాక్టు సిబ్బంది గొంతుపై కత్తి పెట్టి బెదిరించాడు. రాజేంద్రనగర్ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నాడు. చింతల్‌మెట్ ప్రాంతంలోని ఏఆర్‌కే కన్‌స్ట్రక్షన్స్ అపార్ట్‌మెంట్ 504లో అహ్మద్(30) తన కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. రెండు నెలలుగా విద్యుత్ బిల్లు చెల్లించలేదు. 204 రూపాయలు బాకీ ఉండడంతో ఈ నెల మొదటి వారం నుంచి బిల్లు చెల్లించాలని ఇమ్రాన్ సూచించాడు. 25వ తేదీ వరకు చెల్లించకపోవడంతో ఉదయం అపార్ట్‌మెంట్‌కు వచ్చి ఇమ్రాన్ విద్యుత్ కనెక్షన్ తొలగించాడు. విషయాన్ని వాచ్‌మెన్‌కు తెలిపి అక్కడి నుంచి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన అహ్మద్ విద్యుత్ కనెక్షన్ తొలగించారని చూసి ఇమ్రాన్‌కు ఫోన్ చేసి బూతులు తిట్టాడు. అనంతరం ఉప్పర్‌పల్లిలోని బిల్ కౌంటర్ వద్దకు వచ్చాడు. ఇమ్రాన్ ఎవరు అంటూ కౌంటర్‌లో ఉన్న మహిళా ఉద్యోగిని అడిగి..తెలుసుకుని అతన్ని బయటకు లాక్కెళ్లి కత్తి తీసి గొంతుకు పెట్టి దాడికి పాల్పడ్డాడు. స్థానికులు, సిబ్బంది అహ్మద్‌ను సముదాయించారు. విషయాన్ని ఇమ్రాన్ ఉన్నతాధికారులకు తెలపడంతో తోటి ఉద్యోగులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం డివిజన్ ఏడీఈ సత్యనారాయణ, ఏఈ హాథీరామ్, 1104 సంఘం ప్రధాన కార్యదర్శి అజీమ్, తోటి ఉద్యోగులు కలిసి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ చేరుకున్నారు. విషయాన్ని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించాలని అడిగితే దాడులకు పాల్పడడం ఏమిటని డీఈ రత్నాకర్ ప్రశ్నించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

- రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA=(HMDA) లేఔట్లో PLOT కలవు. ఫ్రీ సైట్ విజిట్‌కు సంప్ర. Ph: 9949695027 [HA-902]
- రామోజీఫిల్మ్ సిటీ దగ్గరలో ఇప్పు నిర్మిస్తున్న HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో కంపెనీ డైరెక్ట్ ప్లాట్లు ఇంట్రెస్ట్ గలవారు మాత్రమే. సంప్ర: 9515438614 [G-3060]
- యాదగిరిగుట్ట @ వంగపల్లిలో వరంగల్ హైవే ఫేసింగ్‌కు DTCP అప్రూవల్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. గజం: 10,999/- రూ॥ ఫిక్స్‌డ్ ప్లాట్ కొనుగోలుపై 20 గ్రా॥లు గోల్డ్ లక్కీడ్రా కలదు. 96666 95886 [G-3062]
- Happy independence Day Commercial & ready to construct plots @ Yadadri YTDA, Bibinagar & Kottur HMDA & EMI. 99081 78629. [HA-1481]

LAND FOR SALE

- అద్భుత అవకాశం ప్రాపర్టీ. షాద్‌నగర్ బెంగుళూరు హైవే 2వ బిట్ వద్ద ఆషియానా హోటల్ సమీపంలో 6 ఎకరాలు 20 గుంటలు అమ్మకానికి భూమి. ఫోన్: 76718 86273 [V-6050]

Services

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792810]

BUSINESS OFFER

- మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్: 9494995999 [H-787429]
- బిజినెస్ అవకాశం. తక్కువ పెట్టుబడి ఎవరికైనా చేయాలని ఇంట్రెస్ట్ ఉన్న వ్యక్తులు ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు. సెల్: 9063518087 [K-1141940]
- ఒక సరైయిన రోజువారి ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర॥ 7793987988 [G-776147]

HOME NEEDS

PEST CONTROL

- వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర: Ph: 7981533849, 9490179238 [HA-749]
- చెదలు, బొద్దింకలు నివారణ, న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282 / 8333030227. [HA-10064]

SOFA REPAIR

- నైస్ సోఫా రిపేరు మీ ఇంటి వద్దనే అన్ని రకాల సోఫాలు, కర్టెన్స్, పాలిష్, కంప్యూటర్ చైర్స్, హెడ్ బోర్డ్స్ రిపేరు చేయబడును. Ph: 9177233997, 9666231072 [HA-10732]

PERSONAL CARE

CHANGE OF NAME

- అభినయ్ రాజ్ తండ్రి దేవేందర్ గౌర్ మోహన్ రాజ్ R/o. E207, ఆదిత్య సన్‌షైన్, ఇజ్జత్‌నగర్, కొండాపూర్, హైదరాబాద్ అను నేను నా పేరును దేవేందర్ అభినయ్ రాజ్ నుండి భవిష్యత్ అవసరాలు అన్నింటి కొరకు అభినయ్ రాజ్ అని మార్చుకున్నాను. [WB-50472]
- I, Banda Dhanraj S/o. Banda Narsimha, R/o. H.No.1-38/9/1, Raipole Village, Ibrahimpatnam Mandal, RR(D), T.S, I have Changed My Name as Banda Sai [H-792645]
- I, Kruthi Reddy T & T.Kruthi D/o. Tappeta Adinarayana Reddy & Tappeta Sunita, R/o. C1101 Mahindra Ashvitha apartments KPHB Colony -500072 has Changed my name as Tappeta Kruthi. [H-792816]
- I, Reddy Nitya Poreddy & Poreddy Nitya Reddy & P.Nitya Reddy & P.Nitya D/o. Bhaskara Poreddy reddy & Sudha Poreddy Reddy R/o. C1108 Ashvitha Mahindra apartments, KPHB Colony -500072 has Changed My Name as Nitya Reddy [H-792817]
- I, T.Sunita & T.Sunitha & Tappeta Sunita Reddy & Sunita Tappeta, W/o. Tappeta Adinarayana Reddy R/o. C305 Ashvitha Mahindra apartments KPHB Colony -500072 has Changed My Name as Tappeta Sunita [H-792815]
- I, Gogisetty Thanuja (Old Name) D/o: Gogisetty Malakonda Rayudu, R/o :Flat no 208,prime Heights,Nizampet Road,Opp Sangamitra School,Kukatpally, Hyd 85, Have Changed My Name as Gogisetty Venkata Thanuja (New Name) For All Purposes. [HA-2922]
- I, Mohamed Faseeur Rahaman S/o: M E Rahaman, R/o : Plot No -04, H. no -8-3-993/3, Srinagar Colony Main Road, Opp Nikhil Hospital, Srinagar Colony, Hyderabad Andhra Pradesh-500073, have changed my name and shall hereafter be Known as Mohammad Fasee Ur Rahaman. [UA-28423]

LOST

- I, Vijil Komanthakkal Rahulan S/o: KK Rahulan Have Lost my Two passports Nos: Z1528456 and Z2826095 while house Shifting on 15/01/2022. If found please Contact : 9445060066. [HA-28581]

TOURS & TRAVELS

- మహర్షియాత్రలు: ఫిబ్రవరిలో కర్ణాటక, 3/4 గుజరాత్ మ.ప్ర.జ్యో.13రో.18క్షే, 18/4 నేపాల్-ముక్తినాథ్, కాశి 14రో.18క్షే, 11/5 & 25/5 & 10/6 చార్ధామ్ యాత్రలు 16రో.18క్షే, శర్మ. ఫోన్. 8019821107 [G-6133]
- 15/5, 16/5, బద్రీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి, 14/6 అమర్‌నాథ్, వైష్ణవి. 22/3, 22/4, శ్రీలంక, శాంకరీదేవి ప్రతీ 10 టికెట్ల బుకింగ్‌పై గోల్డ్ కాయిన్ ఫ్రీ. సంప్ర॥ 8121682275/9849747093 [H-792649]

Wanted

- 10th, ఇంటర్, డిగ్రీ, ITI, డిప్లొమా, BE, B Tech, MBA: టెలికాలర్స్ కలెక్షన్, డ్రైవర్లు, DTP, పాస్టర్లు, ADVT, సేల్స్, రిపోర్టర్లు, సూ॥వైజర్స్, హెల్పర్లు. జీ॥8–16K + హాస్టల్. @ 9505288777 [H-792901]
- షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-10046]
- మహేశ్వరం హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీకి అవసరమైన సహాయకులు (స్త్రీ/పురుష) డ్యూటీ-8 గంటలు. నికర చెల్లింపు 11,000/- + PF, ESIC, పని 26 రోజులు,. సంప్రదించండి 9676419993 [HA-08591]
- సెక్యూరిటీ గార్డ్స్ అ"కా" వామేన్ కా" ఇస్నాపూర్, బాలాపూర్, సుల్తాన్‌పూర్, కర్మన్ ఘాట్, ఎల్బీనగర్, మణికొండ, కాళీ మందిర్, బండరావిరాల, శాలిబండ చౌరస్తా. రూం+భో, జీ: 10K-15K. Ph: 7702770830 [HA-10065]
- హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని, తోటపని, పెంపుడు జంతువులను చూసుకొనుటకు స్త్రీలు, పురుషులు, భార్యాభర్తలు & డ్రైవర్లు కావలెను. జీతం: 9 వేలు -12 వేలు. ఉచిత వసతి + భోజనం కలదు. సంప్ర: 9550071630, 9701391347 [H-786824]
- అన్నపూర్ణ హోమ్ కేర్ Govt Reg:లో బేబీ కేర్, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్ స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. Ph: 9390427694 [H-778961]
- హౌస్ కీపింగ్ & సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ 3సం॥ Exp. Hyd. లో వర్క్ చేయుటకు & సదాశివపేట కొరకు ASO 3సం॥ Exp. తో కావలెను. సంప్ర. : 8688420544, 8688420243. [H-793354]
- ఎల్బీనగర్, అప్పాజంక్షన్ ప్రముఖ ఇంటర్‌నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు, జీతం: 10,000+ఉచిత భోజనవసతి, హౌస్ కీపింగ్ సూపర్ వైజర్లు కావలెను, M.J. మూర్తి: 9849079995, నరేష్: 9848503670. [HA-10063]
- మహిళలకు గొప్ప సువర్ణ అవకాశం మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంటి వద్ద నుండే స్థిరమైన ఆదాయాన్ని పొందండి ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై పీరో: 6309527444. [H-787430]
- అర్జెంటుగా జంట నగరాల పరిసర ప్రాంతాలలో పని చేయుటకు RTC కార్గో వెహికల్స్ పై అటెండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, మంచి జీతం, వసతి కలదు. ఫోన్:040 -66366664, 9392663777, 9502728639, 9248663777. [HA-1325]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్సును చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 7569955551/ 9848571888 [H-786823]
- హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ (బాయ్స్) కావలెను. జీతం: 15,000+రూమ్, భోజనం ఫ్రీ. ఫోన్ : 9059135749, 8886414541. [HA-10062]
- Wanted Pharmacist, Assistant Pharmacist, Trainee Experience: 1 yr to 3 Yrs and also Fresher Qualification: B.Pharm, D.Pharm, Any Degree, Inter/SSC Location: BHEL, Hyderabad. Interested candidates may send their CVs to Email: jobs@ahcpharmacy.in [WB-50308]
- Wanted Female: TeleCallers, Male:- Field Executives + Managers + Office Incharge + Jr. Accountant, (B.Com Mandatory) Qly: 10th - MBA, Fixed Salary + Incentives + Bonanzas. Details Call @ 9948453000 [H-787428]
- Work From Home in MNC, Training and Support System Provided, Any Back ground People Can Work with us. Whats App: Name, Age, Qly. Ph: 9603221166 [HA-917]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక: ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

జోన్ సెంటర్స్

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453